# చేపల వేటకు వెళ్ళి వ్యక్తి గల్లంతు

**ప్రజాపక్షం/బెజ్జంకి:** చేపల వేటకు వెళ్ళి వ్యక్తి నీటిలో గల్లంతైన సంఘటన మండల పరిధిలోని తోటపల్లి గ్రామ శివారులో ఆదివారం సాయంత్రం చోటు చేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల మేరకు సందిరి లక్ష్మణ్ (50) వరుసగా కురుస్తున్న భారీ వర్షాలకు తోటపల్లి ఆన్‌లైన్ రిజర్వాయార్ లోకి నీటి వరద ఉధృతి పెరగడంతో స్థానిక ముదిరాజ్‌లతో కలిసి చేపట వేటకు వెళ్ళి గల్లంతయ్యాడు.స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో రెస్క్యూ టీమ్‌తో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకోని రాత్రి వరకు గాలింపు చర్యలు చేపట్టినా ఫలితం లేకుండా పోగా తిరిగి సోమవారం ఉదయం సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను,ఆర్డీవో రామ్మూర్తి, స్థానిక తహాశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి,ఎంపిడివో ప్రవీణ్,ఎస్ఐ కృష్ణా రెడ్డి పర్యవేక్షణలో గజ ఈతగాళ్ళ సహాయంతో



గాలింపు చర్యలు చేపట్టారు వరద ఉధృతి తగ్గుముఖం పడితే వ్యక్తి ఆచూకి అభ్యమయ్యే అవకాశాలున్నాయని అధికార యంత్రాంగం అంచనా వేస్తున్నారు.కుటుంబ సభ్యులు,గ్రామస్తులు తదితరులున్నారు.


ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

మంగళవారం | 03 సెప్టెంబరు, 2024 | పేజీలు : 06


# ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి

## మంజీరా బ్యారేజీని సందర్శించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ్మా



**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి:**జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలు కారణంగా ప్రాణ ఆస్తి నష్టం కాకుండా అధికారులు అవసరమైన అన్ని రకాల ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాజీ ఎమ్మెల్యే పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డిలతో కలిసి సంగారెడ్డి మండలంలోని మంజీరా బ్యారేజ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. వర్షాల కారణంగా ప్రాణ నష్టం జరగకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో నివసిస్తున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. జిల్లాలోని అందోల్ న్యాల్కల్, బొల్లారం తదితర మండలాలలో అధిక వర్షపాతం నమోదు అయినందున ఆయా ప్రాంతాలలో శిథిలావస్థల ఉన్న ఇండ్లల నివసిస్తున్న వారిని సురక్షిత ప్రాంతాలకు అదికారులు తరలించినట్లు తెలిపారు. సంగారెడ్డి జిల్లాలోని మంజీరా బ్యారేజ్ పూర్తి నీటి సామర్థ్యం ఒకటిన్నర టీఎంసీలు కాగా బ్యారేజ్ పూర్తిగా నిండడంతో ఒక గేటు ఎత్తి నీటిని కిందికి వదులుతున్నట్లు తెలిపారు. ప్రాజెక్టులోకి ఇన్ఫ్లో 2300 క్యూసెక్కులు ఉండగా అవుట్ ఫ్లో 3100 క్యూసెక్కులు నీటిని కిందికి వదులుతున్నట్లు తెలిపారు. దీంతో మంజీరా తీరా గ్రామాల ప్రజలకు అప్రమత్తంగా చేయాలని అధికారులకు సూచించారు. వర్షాలలో సహాయక చర్యలు చేపట్టడానికి జిల్లా స్థాయిలో సంగారెడ్డి కలెక్టరేట్లో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కంట్రోల్ రూమ్‌కు వచ్చే పిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించి అవసరమైన అన్ని రకాల చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. విద్యుత్ శాఖకు సంబందించి ప్రత్యేకంగా సంగారెడ్డిలోని ఎస్ఈ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి అవసరమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. చెరువులు, కుంటలు ,వాగులలో భారీగా వరద నీరు వస్తుండడంతో నీటి పారుదల శాఖ అధికారులు అప్రమత్తమై అవసరమైన అన్ని జాగ్రత్తలు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. చెరువులో వాగులు వంకల వైపు ప్రజలు వెళ్లకుండా చూడాలని రెవెన్యూ పోలీస్ అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. రోడ్లపై వాగులు ప్రవహిస్తున్న చోట్ల అవసమైతే బారికేడ్‌లు ఏర్పాటు చేసి ప్రజలు వాహనాలు వెళ్లకుండా జాగ్రత్తలు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. 48 గంటల్లో కూడా భారీ వర్షాలు జిల్లాలో పడే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలు అవసరమైతేనే బయటకు రావాలని జిల్లాలో ప్రాణనష్టం జరగకుండా అధికారులు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. నీట మునగిన పంట పోలాలకు వర్షాల వల్ల కూలిన ఇండ్లకు ప్రభుత్వ పరంగ నష్టపరిహారం అందేలా చర్యలు తీసకోనున్నట్లు మంత్రి తెలిపారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ జిల్లా అధికారులతో భారీ వర్షాలపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రూపేష్, ఇరిగేషన్, ఎస్.ఈ యేసయ్య, జిల్లా అటవి శాఖ అధికారి శ్రీదర్‌రావు సంబందిత శాఖల అదికారులు పాల్గొన్నారు.

# నీటిలో మునిగిన పంట పొలాలు

## చీకటిలోనే మగ్గుతున్న రాంపురం, మద్దివంచ గ్రామాల

**ప్రజాపక్షం/ గార్ల :** మండలంలో గత మూడురోజులుగా ఎడతెరపి లేకుండా వర్షాలకు గార్ల పాకాల ఏరు ఉధృతంగా ప్రవమించడంతో సోమవారం రోజు అంతా గార్ల మండల కేంద్రం జల దిగ్బందంలో చిక్కుకుంది. ఏటి ఉధృతి కొంతమేర తగ్గినా రాంపురం,మద్దివంచ గ్రామాలకు రాకపోకలు నిలిచి, విద్యుత్,మంచినీటి సరపరా లేక ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారు. ఆదివారం మండలం కేంద్రం జల దిగ్బందంలో చిక్కుకోవడంతో పరిసర గ్రామాలకు రాకపోకలు నిలవడమే కాకుండా విద్యుత్,మంచి నీరు,వైద్య సదుపాయాలకు అంతరాయం ఏర్పడింది.





పాకాల ఏరు ఉధృతి కొంత తగ్గడంతో ,ముల్కనూరు,సత్య నారాయణపురం,మహబుబాబద్,వైపు వెళ్ళు ప్రయానికులకు మార్గం సుగమం అయింది,కానీ రాపురం,మద్దివంచ , బుద్దారం, గ్రామ పంచాయతీల ప్రజలకు ఇప్పటికీ విద్యుత్,మంచినీటి సరపరా మెరుగు పడక ప్రజలు చీకటిలోనే అవస్థలు పడుతున్నారు. ఇంత జరుగుతున్నా రెవిన్యూ అధికారులు సహయక చర్యలలో ఎక్కడా కనిపించక పోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, మండలంలో వేల ఎకరాల వరి పొలాలు ఇంకా నీట మునిగే ఉన్నాయి. వరదలలో మునిగి కొట్టుకు పోయిన పంట పొలాలను అంచనా వేసి రైతులను అదుకోవాలని రైతులు ప్రజలు కోరుతున్నారు. బయ్యారం మంలంలో పర్యటించిన మంత్రులు ఎంఎల్ఏలను మండల నాయకులు గార్ల మండలంలోను పర్యింటించేలా చూసి నష్ట పోయిన రైతులకు నష్ట పరిహారం అందించేలా చూడాలని కోరుతున్నారు.

# పాలియేటివ్ కేర్‌కు ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తింపు

## రాష్ట్ర ఆయుష్ డైరెక్టర్ ప్రశాంతి

**ప్రజాపక్షం/గజ్వేల్:** ప్రాణాంతక అనారోగ్యంతో బాధపడుతున్న రోగులకు పాలియేటివ్ కేర్ ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని రాష్ట్ర ఆయుష్ డైరెక్టర్ శ్రీమతి ప్రశాంతి స్పష్టం చేశారు. సోమవారం సిద్దిపేట జిల్లా క్షీర సాగర్ లోని హంస హోమియోపతి వైద్యశాల, మరియు పరిశోధన కేంద్రంలో నిర్వహించిన జాతీయ సెమినార్ కు ఆమె ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం ప్రసంగించారు. అయితే పాలియేటివ్ కేర్ తో రోగి శారీరకంగా, మానసికంగా గట్టెక్కడంతోపాటు జీవన నాణ్యత మెరుగుపడుతుందని చెప్పారు. పాలియేటివ్ కేర్ కు ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తింపు ఇవ్వగా, సరైన చికిత్సతో బాధలను నిరోధించి ఉపశమనం కలిగిస్తుందని అన్నారు. అలాగే ఇందులో వైద్యులు, వైద్య సిబ్బంది, నర్సింగ్, ఫార్మసిస్ట్, ఫిజియోథెరపిస్ట్ తదితర భాగస్వామ్యం ఉంటుందని, ప్రతి మనిషి జీవితంలో అన్ని రకాల వైద్య విధానాలపై చైతన్యం కలిగి ఉండాలని తెలిపారు. ఈ విధానాన్ని మరింత మెరుగుపరచడానికి జాతీయ స్థాయిలో మార్గదర్శకాలు రూపొందిస్తుండగా, రోగుల్లో ఉపశమన, సంరక్షణ సేవలు విస్తృతంగా జరగాలని ఆకాంక్షించారు. గౌరవ అతిథిగా హాజరైన జేఎస్ పిఎస్ ప్రభుత్వ హోమియోపతీ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అల్లోపతి, ఆయుర్వేద, యునాని, హోమియో, నేచురోపతి సిద్ధ వంటి వైద్య విధానాల ప్రాముఖ్యతను గుర్తించాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వివిధ కళాశాల నుండి 700 మంది వైద్య విద్యార్థులు ఈ సెమినార్ కు హాజరుకాగా, జాతీయస్థాయిలో ఇలాంటి సదస్సులు నిర్వహించి చైతన్యం చేయాలని వివరించారు.

# జనగామను కమ్మేసిని కారు మబ్బులు

రోజంతా ముసురే

అలుగు పోస్తున్న చెరువులు

ఇంకా మొదలు కానీ రాకపోకలు



4

# సోషల్ మీడియాలో వదంతులను నమ్మద్దు

సిద్దిపేట ఏసిపి మధు



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** వినాయక చవితి పర్వదినాన్ని శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా జరుపుకోవాలని సిద్దిపేట ఏసిపి మధు అన్నారు. సోమవారం స్థానిక ఎన్జీఓ భవన్‌లో వినాయక మండపాల నిర్వాహకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వినాయక మండపాలు వివరాలు ఆన్‌లైన్ పొందుపర్చిన ఫార్మాట్‌తో అనుమతి తీసుకోవాలన్నారు. భిన్నత్వంలో ఏకత్వంలో పండుగలు నిర్వహించుకోవాలన్నారు. శాంతియుత వాతావరణంలో పండుగలు నిర్వహించుకోవటం మంచి సంస్కృతి అన్నారు. పోలీస్ డిపార్ట్‌మెంట్ పక్షాన నిఘాతో సహాయ సహకారాలు నిత్యం ఉంటాయన్నారు. వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా ఉత్సవ కమిటి సభ్యులు, మండపాల యజమానులు వివిధ యువజన సంఘాల సభ్యులు పోలీసుల సలహాలు, సూచనలు, పాటించి ప్రశాంతవాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవాలన్నారు. శాంతిభద్రతలకు భంగం కలిగించవద్దని, రాకపోకలకు ఏటువంటి ఇబ్బందులు లేకుండ ఉన్న ప్రదేశాల్లో మాత్రమే వినాయకులను ఏర్పాటు చేసుకోవాలన్నారు. వినాయక ప్రతిష్ట నుండి నిమజ్జనం పూర్తయ్యేవరకు పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు, మండపాల నిర్వాహకులు వినాయక మహోత్సవం సందర్భంగా ఏ సమస్య ఉన్న వాట్సాప్‌లో మెస్సేజ్ వెంటనే సమస్య పరిష్కరిస్తామన్నారు. అన్ని మతాల వారు కలిపి పండుగ జరుపుకోవటం సిద్దిపేటలో గొప్ప ఆచారమన్నారు. విద్యుత్ శాఖ అనుమతి తీసుకొని విద్యుత్‌ను వినియోగించుకోవాలన్నారు. విగ్రహం స్టేజీ వద్ద ఏలాంటి వస్తువులు ఉంచవద్దన్నారు. వినాయక మండపాల సత్ప్రవర్తన కలిగిన వాలంటీర్లను ఉంచాలన్నారు. గణేష్ మండపాల వద్ద నాణ్యత కలిగిన వస్తువులను ఏర్పాటు చేయాలన్నారు. మూడు వైపుల టార్పాలిన్‌తో కప్పవలేనన్నారు. ట్రాఫిక్‌కు ఏలాంటి అంతరాయం కల్గించవద్దన్నారు. గణేశ్ వాలంటీర్లు 24 గంటల పాటు తప్పనిసరిగా కాపలగా ఉండాలన్నారు. విగ్రహాల వద్ద బాక్స్ టైప్ స్పీకర్లు మాత్రమే వినియోగించాలన్నారు. లౌడ్ స్పీకర్లు ప్రార్థన మందిరాలు, విద్యాలయాలు, ఆసుపత్రుల వద్ద ఏలాంటి ఇబ్బంది కల్గించవద్దన్నారు. వినాయక మండపాల వద్ద కొత్త వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. సోషల్ మీడియాలో వచ్చే అనవసర ఉదంతాలను నమ్మవద్దన్నారు. విగ్రహ ప్రతిష్ఠ నుండి మొదలుకొని నిమజ్జనం వరకు సంబంధిత ఆర్గనైజర్లు పూర్తి బాధ్యత వహించాలన్నారు. నిర్ణయించిన లోపు వినయక నిమజ్జనం పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సిఐలు లక్ష్మి బాబు. ఉపేందర్, విద్యాసాగర్, ఉత్సవ కమిటి నిర్వాహకులు ,వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీజన్ వ్యాధులపై జాగ్రత్త

**ప్రజాపక్షం/చెన్నారావుపేట:** సీజన్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని మండల మండల వైద్యాధికారి భూక్య సరోజన అన్నారు. సోమవారం మండలంలోని పాపయ్యపేట గ్రామంలో వాడుకలో లేని వ్యవసాయ బావిని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని గ్రామాలలో వాడుకలో లేని గ్రామం సమీపంలో ఉన్నా వ్యవసాయ బావులు, మురికి గుంటలు, పెంట గుంటలు వెంటనే పూడ్చాలని సూచించారు. ప్రజలు కూడా డెంగ్యూ, టైఫాయిడ్, వైరల్ జ్వరాలు పెరుగుతున్నందున ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. చెడిపోయిన వస్తువులను దోమల వృద్ధిని అరికట్టవచ్చని అన్నారు.కాచి వడపోసిన మంచి నీళ్ళను తాగాలని సూచించారు. సిహెచ్ఓ బాదావత్ భద్రయ్య, సూపర్ వైజర్ రామేల్, వైద్య సిబ్బంది సరియా, కాంతి, ఆశా కార్యకర్తలు సాలమ్మ , పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## ఆర్ట్స్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ బద్రు నాయక్ మృతి

**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో2013నుండి 2015 వరకు ప్రిన్సిపల్ గా పనిచేసి 2015 ఆగస్టు 31 పదవి విరమణ చేశారు. ఆచార్య జి. బద్రు నాయక్ సోమవారం ఉదయం నాలుగు గంటలకు హనుమకొండ ఎక్సైజ కాలనీలో తన నివాసంలోనే తుదిశ్వాస విడిచారు. ఆచార్య బద్రు నాయక్ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ గా పనిచేసిన కాలంలో కళాశాలకు న్యాక్ ఏ గ్రేడ్, స్వయం ప్రతిపత్తి వచ్చింది. అదేవిధంగా బద్రు నాయక్ కాకతీయ విశ్వవిద్యాలయంలో బోధనేతర సిబ్బంది గా చేరి కాకతీయ విశ్వవిద్యాలయం చరిత్ర విభాగంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్( పీజీ) పూర్తి చేసి చరిత్ర విభాగంలో అధ్యాపక వృత్తి చేపట్టినారు. అనంతరం పీహెచ్డీ పూర్తి చేసి ఆచార్యునిగా పదోన్నతి పొందిస్తారు. కాకతీయ విశ్వవిద్యాలయంలో అనేక పరిపాలన పదవులు సమర్థవంతంగా నిర్వహించిన పేరు భద్ర నాయక్ ఉంది ఆర్యభద్రునాయక్ మృతి పట్ల యూనివర్సిటీ రిజిస్టర్ ఆచార్య మల్లారెడ్డి, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి, కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది బద్రు నాయక్ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేశారు.

## గట్లనర్సింగాపూర్ ప్రభుత్వ భూముల్లో వివాదం

విచారణ చేపట్టిన తహసీల్దార్ ప్రవీణ్ కుమార్

**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** తమ వ్యవసాయ పొలాల పక్కనే ఉన్న ప్రభుత్వ భూములను పాడి పశువుల కోసం వాడుకుంటుంటే కొందరు దౌర్జన్యం చేస్తూ దాడులు చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. బాధిత రైతులు తెలిపిన వివరాల ప్రకారం... హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్లనర్సింగాపూర్ గ్రామంలో సర్వే నంబరు 229లో మూడేకరాల పదమూడు గుంటల అసైన్డ్ భూమి ఉంది. ఆ భూమి గతంలో అదే గ్రామంలో పనిచేసే పట్వారీ వానమామల సంపత్ కుమార్ పేరా ఉండగా ప్రస్తుతం డిజిటల్ సైన్ పెండింగ్‌లో ఉన్నది. చాలా ఏండ్ల క్రితం సదరు పట్వారీ కుటుంబం గ్రామం నుండి వెళ్లిపోయారు. ఖాళీగా ఉన్న ఆ భూమిలో స్థానిక రైతులు మెరుగు రాజయ్య, మాదం లింగయ్య, గడల కుమారస్వామి, మద్దెల సరోజన, గడల రాజేందర్, జక్కుల స్వరూప తమ పశువుల కోసం గడ్డి నిల్వ, పంట కల్లం బండ ఏర్పాటు చేసుకుని వాడుకుంటున్నారు. కాగా ఇటీవల ఆ భూమి తాము కొనుగోలు చేసామని అదే గ్రామానికి చెందిన బరిగె మీనయ్య అతని కుటుంబ సభ్యులు స్థానిక రైతులపై దాడిచేయగా ములుకనూరు పోలీసులు కేసు నమోదు చేసారు. ఈ భూవివాదంపై భీమదేవరపల్లి తహసీల్దార్ క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టారు. విచారణలో స్థానిక రైతులపై దాడి చేసిన వ్యక్తి తాను అసైన్డ్ భూమి కొనుగోలు చేసానని తెలుపగా, ప్రభుత్వ భూమి అమ్మడం కొనడం చెల్లదని తహసీల్దార్ వారికి వివరించారు.

## యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో అత్యధికంగా భారీ మెజారిటీ ఇవ్వాలి

**ప్రజాపక్షం/వెంకటాపూర్ (రామప్ప):** మండలంలోని పాపయ్యపల్లి, నర్సాపూర్ గ్రామాలలో తెలంగాణా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీశిశు, సంక్షేమ మంత్రివర్యులు డాక్టర్ దనసరి అనసూయ(సీతక్క) గారి ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులుపైడాకుల అశోక్ సూచనల మేరకు రాష్ట్ర ఏర్పాటు చేసిన యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో భాగంగా పాపయ్యపల్లి మరియు నర్సాపూర్ గ్రామాలలో యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు ఏర్పాటు చేసిన సమావేశాలకు ముఖ్యఅతిథిగా ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులుమామిడిశెట్టి నవనీత్ పటేల్(కోటి) హాజరై యువత ఈ ఎన్నికలలో చాలా చురుగ్గా పాల్గొని మన ములుగు జిల్లానుంచి అత్యధిక మెజారిటీ ఇచ్చి మన జిల్లా యూత్ ఎలక్షన్ లో ప్రథమస్థానంలో ఉండే విధంగా కృషిచేయాలని వివరించారు. అలాగే ఈ ఎన్నికలకు 18 నుంచి 35 సంవత్సరాల వరకు యువతీయువకులను గ్రామాలలో తిరిగి ఈ ఎన్నికలు సవ్యంగా ఆన్లైన్ లో జరిగేవిధంగా చూడాలని మార్గనిర్దేశం చేశారు. అభ్యర్థుల జాబితా/అభ్యర్థి సిరియల్ నం. రాష్ట్ర అధ్యక్షులు అభ్యర్థికక్కిడి శివచరణ్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ అభ్యర్థిసుజిత్ రెడ్డి, జిల్లా అధ్యక్ష అభ్యర్థిఇస్సార్ ఖాన్ మహమ్మద్, జిల్లా జనరల్ సెక్రెటరీ అభ్యర్థివంచ. రిషికేష్ రెడ్డి, నియోజకవర్గ అధ్యక్ష అభ్యర్థిమారం సుమన్ రెడ్డి, మండల అధ్యక్ష అభ్యర్థికట్టికోళ్ల వెంకటేష్ యాదవ్, ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ఐయు జిల్లా అధ్యక్షులు మామిడిశెట్టి కోటి, జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ అభ్యర్థివంచ రిషికేష్ రెడ్డి, గణేష్ఆయా గ్రామాల యూత్ గ్రామకమిటీ అధ్యక్షులు, యువ నాయకులు మరియు అనుబంధసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తం

**ప్రజాపక్షం/ నర్సంపేట :** సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బానోజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి అరుణ్‌చంద్ర అన్నారు.నర్సంపేట పట్టణంలోని 24వ వార్డులో సీజనల్ వ్యాధులపై హెల్త్ క్యాంప్‌ను నిర్వహించారు. ఈ హెల్త్ క్యాంప్‌లో పలువురు రోగులను పరిశీలించి ఉచితంగా మందుల పంపిణీ చేశారు. అనంతరం వైద్యాధికారి అరుణ్‌చంద్ర, 24వ వార్డు కౌన్సిలర్ దార్ల రమాదేవిలు మాట్లాడుతూ వర్షాలకు ఎడతెరిపి లేకుండా కురుస్తున్నాయి. ఇంటి ఆవరణలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. నీరు నిలిస్తే దోమలు వ్యాప్తి చెంది అనారోగ్యాల భారీన పడే



అవకాశం ఉంటుందన్నారు. ౦ప్రతి ఒక్కరు వ్యక్తి పరిశుభ్రత పాటించాలన్నారు. ఈకార్యక్రమంలో డాక్టర్ నాగ రాణి, ఏఎన్ఎం సునీత, ఆశ మంజుల, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మానుకోటకు సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రజాపక్షం/హనుమకొండ ప్రతినిధి :** మహబూబాబాద్ జిల్లాకు రాష్ట్ర సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డి రానున్నారు. గత మూడు, నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ, అతి భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలో జరిగిన ప్రాణ, పంట, ఇతర నష్టాలపై పరిశీలన చేయనున్నారు. ప్రాణాలు కోల్పోయిన కుటుబాలను పరామర్శించి వారికి ఎటువంటి హామీ ఇస్తారోనని ప్రజలు వేచి చూస్తున్నారు. ఖమ్మం జిల్లాలో కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో అక్కడ భారీ నష్టం వాటిల్లినట్లు అధికారుల ద్వారా తెలుసుకున్నారు. దీంతో హుటాహుటిన సీఎం రేవంత్‌రెడ్డి సోమవారం ఖమ్మం చేరుకున్నారు. స్వయంగా వరద ప్రాంతాలను సందర్శించి పరిశీలించారు. ఖమ్మంలోనే సోమవారం రాత్రికి బస చేసి మంగళవారం మహబూబాబాద్ జిల్లాకు రానున్నట్లు అధికారులు చెబుతున్నారు.

## సీతారాంపురం మాటును సందర్శించిన తహసీల్దార్

**ప్రజాపక్షం/నెక్కొండ:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం సీతారాంపురం ఆనకట్టను సోమవారం సందర్శించిన తహసిల్దార్ వేముల రాజకుమార్ విపరీతంగా కురుస్తున్న వర్షంతో మాటకు ఏమైనా గండ్లు పడ్డాయా మాట పరిస్థితి ఏంటి అని క్షేత్రస్థాయిలో పరిశీలించిన తహసిల్దార్, పురాతనమైన సీతారాంపురం ఆనక (మాటు) ఆయకట్టు రైతుల సంక్షేమ దృశ్య మాటును పరిశీలించిన తహసిల్దార్ వేముల రాజ్ కుమార్, తహసిల్దార్ వెంట రెవెన్యూ ఇన్స్పెక్టర్ హంస నరేందర్ ఉన్నారు.

## చంటి ముదిరాజ్‌కు సోషల్ సర్వీస్ డాక్టర్ రేట్

**ప్రజాపక్షం/వెంకటాపూర్ :**రాష్ట్రంలో అనేక విద్యార్థి ఉద్యమాలకు మరియు సామాజిక ఉద్యమాలకు నాయకత్వం వహించి పేద విద్యార్థులు అభ్యున్నతి కోసం పాటుపడిన సోషల్ యాక్టివిస్ట్ చంటి ముదిరాజ్ కు సోషల్ సర్వీస్ విభాగంలో డాక్టరేట్ పట్టా పొందారు. చంటి ముదిరాజ్ ఎన్నో సంవత్సరాలుగా ఎన్జీవోలో పని చేస్తూ సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆయన చేస్తున్న సేవలను గుర్తించి దే స్ప్రింగ్ థియోలాజికల్ యూనివర్సిటీ టెక్సాస్ యు.ఎస్.ఎ చంటి ముదిరాజ్ చేసిన సంఘ సేవ, సామాజిక సేవకు గుర్తించి దే స్ప్రింగ్ థియోలాజికల్ యూనివర్సిటీ టెక్సాస్ యుఎస్ఎ (USA) విశ్లేషించి గౌరవప్రదంగా ఆయనకి డాక్టరేట్ పట్టా ప్రదానం చేశారు. హైదరాబాదులో సోమవారం జరిగిన కార్యక్రమంలో చంటి ముదిరాజ్ కు డాక్టరేట్ అందించారు. ఈ అవార్డు పొందడం పట్ల ఆయన అభిమానులు, నాయకులు హర్షం వ్యక్తం చేశారు. వరప్రసాద్, ఆర్టీఐ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సురాగ్నవంతి, కిషోర్ వర్మ, సృజన, గుండెల రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## చెరువు గండిని పూడ్చిన సొంటి రెడ్డి బృందం

**ప్రజాపక్షం/నెక్కొండ:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణంలోని ఊర చెరువు కు గండి పడిందనే సమాచారం తెలుసుకున్న వెంటనే ఆదివారం రాత్రి టిపిసిసి సభ్యుడు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి తన అనుచరులతో వెళ్లి హుటాహుటిన గండిని పూడ్చారు. సంఘటన స్థలానికి రాత్రివేళ హుటాహుటిన సిఐ చంద్రమోహన్, ఎస్ఐ మహేందర్, తాసిల్దార్ వేముల రాజకుమార్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ హంస నరేందర్, ఇరిగేషన్ అధికారులు రైతులు తదితరులు చెరువు గండి పడిన చోటుకు చేరుకున్నారు.సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి మాట్లాడుచు ప్రభుత్వ ఆస్తులను కాపాడటంలో పార్టీ శ్రేణులు ముందు ఉంటారని, గ్రామ రైతుల శ్రేయస్సు దృశ్య గండిని వెంటనే ట్రాక్టర్ల ద్వారా మట్టిని తెచ్చి పూడ్చామని ఆయన అన్నారు.

## గండి పడిన రోడ్డును పరిశీలించిన తహసీల్దార్

**ప్రజాపక్షం/నెక్కొండ:**గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పెద్ద కొరుపోలు ఇంటికన్నె మధ్య రైల్వే మోరి ద్వారా వర్షపు నీరు బయటికి వెళ్లలేక రోడ్డు వెంట రోడ్డుకు గండిపడి వర్షం నీరు వెళ్లిపోయింది. దీంతో రోడ్డుకు పెద్దగండి ఏర్పడింది. సమాచారం తెలుసుకున్న తహసిల్దార్ వేముల రాజకుమార్ హుటా హుటిన రెవెన్యూ బృందంతో సంఘటన స్థలానికి చేరుకొని గండి పడిన ప్రాంతంలో హెచ్చరిక జెండాలు పెట్టి, కంప అమర్చి, వాహనదారులకు ఏ ఇబ్బంది లేకుండా చేశారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట:** రెండు మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో ప్రజలు జాగ్రత్తలు పాటిస్తూ... వర్షకాలంలో కలిగే అపాయాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఉమ్మడి మద్దూరు, ధూల్మిట్ట తహాశీల్ధార్లు మదుసూదన్, సంజీవ్ కుమార్‌లు సూచించారు. ధూల్మిట్ట మండల కేంద్రంలోని మోయతుమేద వాగు, దుబ్బతండాతో పాటుగా, మద్దూరు మండల గాగిల్లాపూర్ పెద్ద చేరువు, పలు గ్రామాల్లో పర్యటించి స్థానికంగా ఉన్న పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. వాతావరణ శాఖ హెచ్చరికల ప్రకారం జిల్లాతో పాటుగా మండలంలో భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు నివసిస్తున్న పాత భవనాలు, ఇండ్లు కూలిపోయో పరిస్థితిలో నివసించే వారు ఉన్నవాటి నుంచి బందువులు, లేద తెలిసిన వారి ఇండ్లలో ఉండాలని పునరావాసంగా, ప్రభుత్వ వసతి గృహాలు అంన్‌గాన్‌వాడి సెంటర్లలలో ఉండే విధంగా, స్థానిక అధికారులు కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడైనా విధ్యత్ స్థంబాలు, చేట్లు




విరిగి కరెంటు వైర్లు తెగిపడిన సంబంధిత శాఖ అధికారులకు తెలియజేయాలని, ఏదైనా సమస్య ఉంటే మీ గ్రామాల్లో ఏర్పటు చేసిన సమాచార ఛట్టం ద్వార ఏర్పటు చేసిన ఫోన్ నెంబర్ల ద్వార సంప్రదించాలని తహాశీల్ధార్ మదుసూదన్ ప్రజలను కోరారు. అలాగే ఉమ్మడి మద్దూరు మండల వ్యవసాయశాఖ అధికారి బి. రామకృష్ణ రైతులకు పలు వ్యవసాయ పంటలపై సూచనలు అందించారు. పత్తి పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ధూల్మిట్ట ఎం.ఆర్.ఐ. రవిందర్, మద్దూరు రమేష్, రేవిన్యో ఆఫీసర్ వేంకటేశ్వర్లు ఆయా గ్రామాల పంచాయితీ కార్యదర్శులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతకు ఎమ్మెల్యే పరామర్శ

**ప్రజాపక్షం/గణపురం:** జయశంకర్ జిల్లా భూపాలపల్లి గణపురం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుజ్జ గంగాధర్ రావు గత 20 రోజులుగా హైదరాబాదులోని యశోద హాస్పిటల్ లో అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకొని హాస్పిటల్ కి వెళ్లి గుజ్జా గంగాధర్ రావు నీ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పరామర్శించారు. అనంతరం తన ఆరోగ్య పరిస్థితిని డాక్టర్ల ద్వారా అడిగి తెలుసుకొని సరైన వైద్యం అందించాలని హాస్పిటల్ వైద్యులను కోరారు.

## సామూహిక జనగణమన కార్యక్రమాన్ని నిర్వహించాలి

**ప్రజాపక్షం/గణపురం:**గణపురం మండల కేంద్రంలో ప్రతిరోజు సామూహిక జనగణమన కార్యక్రమం నిర్వహించాలని గణపురం ఎస్సై రేఖ అశోక్ కుమార్ కి బిజెపి బిజెవైఎం నాయకులు వినతి పత్రం అందించారు. ప్రజలలో జాతీయభావం రేకెత్తించేలా రాష్ట్రంలో పలు ప్రాంతాలలో నిర్వహిస్తున్న గణపురం మండల కేంద్రంలో సైతం కోరడం జరిగింది. దానికి సానుకూలంగా స్పందించిన స్థానిక ఎస్సై త్వరలోనే వర్తక సంఘం వారితో సమావేశం ఏర్పాటు చేసి జిల్లా ఎస్పీ ని ముఖ్య అతిథిగా పిలిచి తప్పక సామూహికజనగల కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేవైఎం కళాశాలల విభాగం రాష్ట్ర కన్వీనర్ మంద మహేష్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మాదాసు మొగిలి, బీజేవైఎం మండల నాయకులు చెలిమల్ల ప్రవీణ్ కుమార్, దండుగుల శేషు పాల్గొన్నారు.

## వైయస్సార్ వర్ధంతి వేడుకలు

**ప్రజాపక్షం/కౌడిపల్లి :**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా కౌడిపల్లి మండల కేంద్రంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో వైయస్ విగ్రహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. మెదక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ పిసిసి ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు సుహాసిని రెడ్డి సోమన్న గారి రవీందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ రావుపాల్గొన్నారు.

## మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** పర్యావరణ పరిరక్షణలో భాగంగా అమర్‌నాథ్ అన్నదాన సేవసమితి ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఈనెల 4న మట్టి విగ్రహాలు పంపిణీ చేస్తున్నట్లు ఆసంస్థ అధ్యక్షులు కొర్డివాడ లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి కైలాసం తెలిపారు. సోమవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమర్‌నాథ్ అన్నదాత సేవ సమితి ఆధ్వర్యంలో గత 12 ఏండ్లుగా మంచుకొండల్లో అమర్‌నాథ్ భక్తులకు ఉచిత అన్నదానం చేస్తున్నట్లు తెలిపారు. దక్షిణ భారతదేశం నుండి అమర్‌నాథ్ యాత్రికులకు ఉచిత భోజనం అందించే ఏకైక లంగర్ సిద్దిపేట అన్నదాన సమితి అన్నారు. అదే విధంగా పర్యావరణ పరిరక్షణకు తమవంతు సహాకారం అందిస్తున్నట్లు తెలిపారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో గణపతి చవితిని పురస్కరించుకొని గత పదిఏండ్లుగా గణేశ్ ప్రతిమలు ఉచితంగా అందచేస్తున్నట్లు తెలిపారు. సిద్దిపేటను స్ఫూర్తిగా తీసుకొని జిహెఎంసితో పాటు, బిసి అభివృద్ధి కమిటి ఆధ్వర్యంలో ఉచిత గణేశ్ విగ్రహాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈనెల 4న బుధవారం సిద్దిపేట వెంకటేశ్వరాలయం సమీపంలో అమర్‌నాథ్ అన్నదాన సేవ సమితి ఆధ్వర్యంలో ఉచిత గణేశ్ విగ్రహాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మట్టి విగ్రహాల పంపిణీకి మాజీ మంత్రి హరీష్ రావు, ఎంపి రఘునందన్‌రావు, ఎంఎల్‌ఏ కొత్త ప్రభాకర్‌రెడ్డి, నిజమాబాద్ ఎంఎల్‌ఏ ధన్‌పాల్ సూర్యనారాయణలు హాజరవుతున్నట్లు తెలిపారు. వినాయక చవితి సందర్భంగా మట్టి విగ్రహాలను పూజించటం పర్యావరణానికి ఏంతో మేలు చేసిన వాళ్లమవుతాయన్నారు. సిద్దిపేట ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవావాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో అమర్‌నాథ్ అన్నదాన సమితి గౌరవ అధ్యక్షులు ఉప్పల భూపతి, పబ్లిసిటి ఇంచార్జి గ్యాదరి పరమేశ్వర్, పిఆర్‌ఓ కుమ్మరికుంట రమేశ్, కోశాధికారి తిప్పర్తి మధుసూదన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బిసి రిజర్వేషన్లు పెంచిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** బీసీ కులగణన చేపట్టిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దూడల సిద్దయ్యగౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42శాతం రిజర్వేషన్లు అమలుచేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా అదనపు కలెక్టర్ పర్మార్ పింకేష్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం సిద్దయ్యగౌడ్ మాట్లాడుతూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవి, కృష్ణగౌడ్‌ల ఆధ్వర్యంలో బీసీల హక్కుల కోసం ఉద్యమించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో తక్షణమే సమగ్ర కుల గణన ప్రారంభించి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు 42శాతం పెంచాలని, బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. బీసీలకు రాజ్యాంగ బద్దమైన హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సలేంద్ర శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎంపీటీసీ సింగారి ప్రశాంత్ యాదవ్, జనగామ మండల ఓబీసీ సెల్ అధ్యక్షుడు కురాకుల నాగరాజు, నాయకులు యాసారపు కరుణాకర్, సాంబరాజు జంపన్న, శైలేంద్ర మధు, కర్రె పరుశరాములు, యాసారపు కృష్ణంరాజు, యాసారపు పరుశరాములు, మునిగె కళ్యాణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## జనగామను కమ్మేసిని కారు మబ్బులు

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** మూడో రోజు సైతం జనగామను వర్షం, కారు మబ్బులు కమ్మేశాయి. సోమవారం రోజంతా ముసురు వర్షం కురిసింది. భారీ వర్షాలతో చెరువులు నిండి అలుగు పోస్తున్నాయి. వరద ప్రభావం కొంత మేరకు తగ్గినా రోడ్డు డైవర్షన్లు తెగిన ప్రాంతాల్లో వాహన రాకపోకలు ఇంకా ప్రారంభం కా లేదు. వర్షం వలన జరిగిన నష్టాన్ని అధికారులు అంచనా వేస్తున్నారు. జనగామ జిల్లాలో 5వేల ఎకరాకు పైగా వరి, పత్తి పంట దెబ్బతిన్నట్లు ప్రాథమిక సమాచారం. ఇక జిల్లా కలెక్టర్‌తో పాటు అధికార యంత్రాంగ పూర్తిగా సహాయక చర్యల్లో నిమగ్నమయ్యారు. ఎక్కడెక్కడా ఎలాంటి నష్టం జరిగిందనే దానిపై అంచనాలు వేస్తున్నారు. సోమవారం భారీ వర్షమే కురిసింది. జిల్లా వ్యాప్తంగా 801 మిల్లీ మీటర్ల నమోదు కాగా ఆవరేజ్‌గా 66.8 మిల్లీ మీ టర్లు నమోదైంది. అత్యధికంగా బచ్చన్నపేలో నమోదై కాగా అత్యల్ఫంగా దేవరుప్పులలో 17.6 మిల్లీ మీటర్లు నమోదైంది. శనివారం రాత్రి నుండి, ఆదివారం మద్యాహ్నం వరకు కురిసిన భారీ వర్షానికి హుస్నాబాద్‌కు వెల్లె రహదారి నానుగుపహాడ్ వద్ద తెగిపోయింది, అదే విధంగా పాలకుర్తి రూట్‌లో పటేల్‌గూడెం వద్ద, నర్మెటకు వెళ్లె దారిలో మేకలగట్టు వద్ద రోడ్డు డైవర్షన్లు తెగాయి. ఇంకా పునరుద్ధరించకపోవడంతో రాకపోకలు ప్రారంభం కాలేదు. దీనితో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. బయటకు వెళ్లడానికి బయపడుతున్నారు. ఇక చెరువులు అలుగు పోస్తుండడంతో రైతులు సంబురం పడుతున్నారు. ఆసంగి పంటకు డోకా లేదంటు రైతుల ఆనందం వ్యక్తం చేశారు. నర్మెట, తరిగొప్పుల, రఘునాథపల్లి, స్టేషన్‌ఘనపూర్, జఫర్‌గడ్ మండలాల్లో సగానికి పైగా చెరువులు నిండాయి. జనగామ మండలంలోనూ పలు చెరువుల్లోకి నీరు చేరింది. వర్షాకాలం చివరలో మూడు రోజుల పాటు భారీ వర్షం కురవడంతో నీటి సమస్య తగ్గి రైతులు పంటలకు ఇబ్బంది లేకుండా ఉండే అవకాశం ఉంది.

## ముత్యంరెడ్డి ఆశయ సాధనకు అందరు కృషి చేయాలి

**ప్రజాపక్షం/దుబ్బాక:** మాజీ మంత్రి చెరుకు ముత్యంరెడ్డి వర్ధంతిని దుబ్బాక నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. తొగుట మండలం తుక్కాపూర్ చెరుకు ముత్యంరెడ్డి స్మృతి వనంలో ముత్యంరెడ్డి వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జీ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే, జిల్లా అధ్యక్షు నర్సారెడ్డి వేడుకలను హాజారై ముత్యంరెడ్డి విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. మిరుదొడ్డి మండలం, దుబ్బాక, రాయపోల్ మండలాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యంరెడ్డి వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, దేవాలయాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో కాల్వనరేశ్ , శ్రీనివాస్, అనంతుల శ్రీనివాస్, శ్రీరాం నరేందర్ తదితరులు ఉన్నారు. సిద్దిపేరైటప్:02డిబికె01, తొగుటలో ముత్యంరెడ్డి వర్ధంతి సంధ్భరంగా పూల మాల వేస్తున్న నాయకులు

## బావిలో పడి వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందిన సంఘటన సోమవారం సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామంలో జరిగినది. సిద్దిపేట త్రీ టౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మిట్టపల్లి గ్రామానికి చెందిన బుట్టె దుర్గప్రసాద్ ఈ నెల 27న ఉదయం 7గంటలకు ఇంటి నుండి వెళ్ళి తిరిగి రాలేదని అతని కోసం వెతికిన ఆచూకీ దొరకక పోవడంతో బుట్టె దుర్గ ప్రసాద్ భార్య మమత ఫిర్యాదు మేరకు ఈ నెల 28 నాడు మిస్సింగ్ కేసు నమోదు అయిందన్నారు. తప్పిపోయిన బుట్టె దుర్గ ప్రసాద్ ఆచూకీ కోసం సాంకేతికంగా పరిశోదించినప్పటికీ ఎలాంటి వివరాలు తెలియరాలేదని అన్నారు. నేడు మిట్టపల్లి గ్రామంలోని ఎడపల్లి నర్సింహారెడ్డి వ్యవసాయ బావిలో ఒక వ్యక్తి చనిపోయి ఉన్నాడని పోలీసులకు సమాచారం రాగా,పోలీసులు గ్రామస్తుల సహాయంతో శవమును బయటకు తీయగా చనిపోయిన వ్యక్తి మిట్టపల్లి గ్రామస్తుడు బుట్టె దుర్గప్రసాద్ అతని కుటుంబ సభ్యులు గుర్తించారు. మృతుడు గత కొంత కాలంగా మూర్ఛ వ్యాధితో భాదపడుతున్నాడని,బహిర్భూమికి వెళ్ళిన సమయంలో ప్రమాదవశాత్తు బావిలో పడి చనిపోయాడని మరణంపై ఎలాంటి అనుమానం లేదని కుటుంబ సభ్యులు తెలపడంతో శవమును సిద్దిపేటకి తరలించి శవపంచనామ నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించామని తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** రోడ్డు ప్రమాదంలోవ్యక్తి మృతి చెందిన సంఘటన సిద్దిపేట జిల్లా కేంద్రంలోని బిజెఆర్ చౌరస్తాలో చోటు చేసుకుంది. స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం సిద్దిపేట అర్బన్ మండలం బక్రీచెప్యాల గ్రామానికి చెందిన మంత్రి శ్రీనివాస్(45) సోమవారం రాత్రి సిద్దిపేట పట్టణంలోని బిజెఆర్ చౌరస్తాలో నడుచుకుంటూ వెళుతుండగా అతనిని లారీ ఢీకొట్టగా అతని తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మరణించాడని,108 ఈఎన్‌టి నరేందర్,పైలట్ వెంకటేశ్‌లు మృతదేహాన్ని సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రి మార్చరీకి తరలించి సిద్దిపేట టూ టౌన్ పోలీసులకు సమాచారాన్ని అందించినట్లు వారు తెలిపారు.

## సిఎం సహాయ నిధి పేదలకు వరం



**ప్రజాపక్షం/కౌడిపల్లి :** సిఎం సహాయ నిధి నిరుపేదకు వరమని మాజీ సిడిసి చైర్మన్ చిలుముల దుర్గారెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని గొల్ల పెద్ద వీరయ్య అనారోగ్యంతో బాధపడుతున్నందువలన సీఎం సహాయనిది నుంచి నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి సహకారంతో 32 వేల రూపాయల చెక్కును పంపిణీ సిడిసి మాజీ చైర్మన్ దుర్గా రెడ్డి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీఎం సహాయనిధి పేదలకు వరం లాంటిదని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి సహకారంతో ఆపదలో ఉన్న ప్రతి ఒక్క మనిషికి ప్రభుత్వం ద్వారా సహాయం చేయడం జరుగుతుందని తెలిపారు. బిఆర్ఎస్ నాయకులు సంఘప్ప చిన్న రామన్న చిన్న వీరయ్య బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలు

**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట:** సిద్దిపేట జిల్లా ఉమ్మడి మద్దూరు, ధూల్మిట్ట మండల కేంద్రాల్లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చేర్యల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కీమీడి జీవన్ రెడ్డి ధూల్మిట్ట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొల సాయిలు ఆద్వర్యంలో వేరువేరుగా ఘనంగా నిర్వహించారు.అంతకు మందు ఉమ్మడి మద్దూరు, ధూల్మిట్ట మండల కేంద్రాలలో వేరువేరుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

**కొహెడ:** సిద్దిపేట జిల్లా కొహెడ మండల కేంద్రంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంద ధర్మయ్య ఘనంగా నిర్వహించారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

**బెజ్జంకి:**ఉమ్మిడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు ముక్కీస రత్నాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సంధర్భంగా వైఎస్ఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాలులర్పించారు.వారు చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్,ఏఎంసి చైర్మెన్ పులి కృష్ణ,మాజీ ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**పాపన్నపేట:** ప్రజల మనిషిగా ప్రజల బాగు కోసం పోరాటం చేసిన వ్యక్తి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి అన్నారు. సోమవారం వైయస్సార్ 15వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన ముఖ్యమంత్రి హోదాలో చేసిన సేవలను మర్చిపోలేమన్నారు.

**కొల్చారం:**కొల్చారం మండలంలోని చిన్న ఘనపూర్ రాంపూర్ గ్రామాలలో వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు సుహాసిని రెడ్డి, టిపిసిసి రాష్ట్ర నాయకులు సోమన్నగారి రవీందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ఆద్యక్షులు నాగులగారి మల్లేశ్ గౌడ్, యువ నాయకులు సుదీర్ రెడ్డి, సీనియర్ నాయకులు దేవన్నగారి శేఖర్, మహేందర్ రెడ్డి, యెల్లుగారి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గుప్త, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సావిత్రి రెడ్డి కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముత్యం గారి గోవర్ధన్, మండల ప్రధాన కార్యదర్శి గంగసాని మహేశ్వర్ రెడ్డి, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు సయ్యద్ అక్రమ్ మండల ట్రెజరర్ చందాపురం మధుసూదన్ రెడ్డి మాజీ సర్పంచ్ రామ్ రెడ్డి, మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వెంకట్ గౌడ్, గడ్డమీది నర్సింలు శ్రీనివాస్ రెడ్డి, పట్లూరు అనిల్ కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**గజ్వేల్:**పిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు ఆధ్వర్యంలో సోమవారం ప్రజ్ఞాపూర్ రాజీవ్ రహదారిపై వైయస్సార్ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా దివంగత వైయస్సార్ అందించిన సేవలను ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర నాయకులు నాయిని యాదగిరి, గోపాల్ రావు, గజ్వేల్, ములుగు మండలాల పార్టీ బాధ్యులు మల్లారెడ్డి, శ్రీనివాస్ గుప్త, నాయకులు ప్రశాంత్, గణేష్ యాదవ్, నర్సింహా రెడ్డి, అనిల్ రెడ్డి, క్యాసారం బాబా తదితరులు పాల్గొన్నారు.

**రాయపర్తి:**మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యలయంలో సోమవారం దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డిలు పూలమాలవేసి నివాళులు అర్పించారు. టౌన్ అధ్యక్షులు మచ్చ రమేష్, మండల నాయకులు మాచర్ల ప్రభాకర్, రెంటాల గోవర్ధన్ రెడ్డి, సరికొండ కృష్ణారెడ్డి, ముద్రబోయిన వెంకన్న, ఏసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాందాటి సుదర్శన్ రెడ్డి, గబ్బెట బాబు, కాంచన పల్లి వనజ రాణి, మునిత,పాల్గొన్నారు.

**ఏటూరునాగారం:**వైఎస్ రాజశేఖరరెడ్డి 15వ వర్ధంతి వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు చిటమట రఘు ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి అయూబ్‌ఖాన్‌లు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి అయూబ్ ఖాన్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి ఖలీల్‌ఖాన్, జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, కన్నాయిగూడెం మాజీ జడ్పిటిసి నమకరం కరణ్ చందు గాంధీ, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింహారావు, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల చిన్న ఎల్లయ్య, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి ఎండి గౌస్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

**నర్సంపేట :**నర్సంపేట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 15వ వర్ధంతివేడుకలను కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్ అధ్యక్షతన సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్, వరంగల్ జిల్లా పార్టీ అధికార ప్రతినిధి తక్కళ్లపల్లి రవీందర్‌రావు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వరంగల్ జిల్లా ఓబీసీ అధ్యక్షుడు ఓర్సు తిరుపతి, పట్టణ మాజీ సర్పంచ్ చిలువేరు రజనీభారతి, మహిళా ప్రధాన కార్యదర్శి పద్మబాయి, పట్టణ మహిళా అధ్యక్షురాలు నూనె పద్మ, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ ఎర్ర యాకుబ్‌రెడ్డి, చింతల సాంబరెడ్డి, మార్కెట్ కమిటి డైరెక్టర్ మధుకర్, రతన్ కుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి మాదాసి రవి, అధికార ప్రతినిధిగుంటి వీరప్రకాశ్, ఆడెపు రమ, బానాల ప్రసన్న, శ్రీనివాస్, సునీత, దేశి లక్ష్మి, బాబురావు, గాజుల రమేష్, మేర్గు సాంబయ్య, రమేష్, లక్ష్మారెడ్డి, రాజేశ్వర్‌రావు, కొలువుల వెంకన్న, సుధాకర్, కొయ్యడి సంపత్, గంధం నరేందర్, టాక రాజు, సాయి పటేల్ తదితరులు పాల్గొన్నారు.

**గార్ల :** మండల కాంగ్రెస్ పార్టి ఆద్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం నాడు గార్ల మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ సెంటర్‌లో గల వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహనికి మండల కాంగ్రేస్ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్‌కమిటి చైర్మన్ భూక్య నాగేశ్వరావు ,మాజీ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్ కోల కుమార్ గౌడ్ , లెనిన్, తోడేటి శ్రీను గౌడ్ , పిల్లలమర్రి వీరస్వామి,ఇమ్రాన్ ,గంద సిరి వీరన్న ,కాగితాల నరెందర్ ,నాగరాజు,కడియం వెంకన్న,నాగభూషణం , అస్మత్,కొండ నాగేశ్వరరావు, మోత్కురి మోగలి తదితరులు పాల్గోన్నారు.

**దేవరుప్పుల:** దేశంలోని అనేక రాష్ట్రాలకు స్ఫూర్తిదాయకంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేద ప్రజల గుండె చప్పుడని కాంగ్రెస్ మండల పార్టి అధ్యక్షుడు నల్ల శ్రీరాములు అన్నారు. సోమవారం వైఎస్ ఆర్ 15వ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే యశసివనిరెడ్డి, ఇంచార్జి ఝాన్సిరెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ మండల పార్టి అధ్యక్షులు శ్రీరాములు ఆధ్వర్యంలో కాంగ్రెస్ మండల పార్టి కార్యాలయ ఆవరణలో వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా నాయకులు తోటకూరి పాండు,కృష్ణ, కాసారపు ధర్మారెడ్డి, ఎస్సీ, బీసీ, ఎస్టీ, మైనార్టి సెల్ మండల అధ్యక్షులు ఇనుముల నాగరాజు, కాడబోయిన గణేష్, భూక్య సజ్జన్‌నాయక్, ఎండీ గులాం రసూల్, నాయకులు రెడ్డిరాజుల రమేష్, బోనగిరి యాకస్వామి, ఓడపెల్లి రవీందర్, దావెర అనిల్‌కుమార్, మహిళ అధ్యక్షురాలు భాగాల మాలతిరెడ్డి, రాంచంద్రు నాయక్, పులిగిల్ల వెంకన్న, తోటకూరి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

**టేకుమట్ల:**వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి వేడుకలు సోమవారం టేమవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా వర్ధంతి వేడుకలు నిర్వహించారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మండల ప్రధాన కార్యదర్శి దాసారపు సదానందం, ఉపాధ్యక్షులు మోతె రాజమౌళి, మాధం కొంరయ్య, మండల కోశాధికారి శాస్త్రుల కిరణ్, వీవర్స్ జిల్లా అధ్యక్షుడు ఆడెపు సంపత్, యూత్ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్, మండల నాయకులు వంగ నరేష్, రఘోత్తం రెడ్డి, రాజేందర్, చిట్యాల మార్కెట్ డైరెక్టర్ విజేందర్, పైడిపల్లి సతీష్, రాజేందర్, సరోత్తం రెడ్డి, గోనె శ్రీనివాస్, మండలయూత్ అధ్యక్షుడు నూనెటి రమేష్‌పాల్గొన్నారు.

**మంగపేట :**మంగపేట మండల కేంద్రంలోని వైస్సార్ సెంటర్ వద్ద ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి దివంగత నేత డాక్టర్ వై యస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్బంగా అయన విగ్రహం కు పూల మాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించి, మండల కేంద్రంలోని ప్రభుత్వ ధవాఖాన లో రోగులకు పాలు, పండ్లు, బ్రేడ్ ప్యాకెట్లు పంపిణీ చేసిన మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో మండలంలోని జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, మండల నాయకులు, మండల సీనియర్ నాయకులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి అభిమానులు పాల్గొన్నారు.















# ఉత్పత్తి పెంచడానికి ఉద్యోగులంతా కృషి చేయాలి

## భూపాలపల్లి ఏరియా జిఎం సయ్యద్ హబీబ్ హుస్సేన్



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** భూపాలపల్లి ఏరియాలో బొగ్గు ఉత్పత్తికి ఉద్యోగులంతా సమిష్టిగా కృషి చేయాలని సింగరేణి జిఎం సయ్యద్ హబీబ్ హుస్సేన్ అన్నారు. సోమవారం భూపాలపల్లి జిఎం కార్యాలయంలో ఆగస్టు నెల ఉత్పత్తి ఉత్పాదకాలపై ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. భూపాలపల్లి బొగ్గు ఉత్పత్తిలో ఇచ్చిన టార్గెట్‌ను పూర్తి చేసే విధంగా ఉద్యోగులు అంకిత భావంతో పనిచేయాలని తెలిపారు. ఆగస్టు నెలలో భూపాలపల్లి ఏరియా లో 2.48 లక్షల టన్నులు కాగా 17,4641 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసి 67శాతం సాధించామని తెలిపారు. రవాణా 261700 లక్ష్యం కాగా 17 720 లక్షల టన్నుల రవాణా చేసి 68 శాతం నిలిచిందని పేర్కొన్నారు. ఎస్ డి ఎల్‌సి పనిగంటలను పెంచాలని అన్నారు. బొగ్గు ఉత్పత్తి కోసం ప్రత్యేకంగా గైర్హాజరు శాతాన్ని తగ్గించి రక్షణతో కూడిన ఉత్పత్తిని పెంచాలని అన్నారు. కార్మికుల రక్షణ విషయంలో రాజీ పడేది లేదని రక్షణతో కూడిన ఉత్పత్తి లక్ష్యంగా సంస్థ ముందుకు వెళుతుందని పేర్కొన్నారు.

కారుణ్య నియామకాలను కాలయాపన చేయకుండా వెంటనే అమలు పరచడం జరుగుతుందని అన్నారు. పదవి విరమణ పొందిన ఉద్యోగులకు సకాలంలో వారికి రావలసిన బెనిఫిట్స్ అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం ఐఈడిసిజె సురేఖ, అధికార ప్రతినిధి కావుల మారుతి, పర్సనల్ మేనేజర్ గుండు రాజు, డిప్యూటీ పిఎం శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్సార్ వర్థంతి వేడుకలు



**ప్రజాపక్షం/టేకుమట్ల :** వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి వేడుకలు సోమవారం టేమవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం సతీష్ గౌడ్ మాట్లాడుతూ ఆ మహనీయులు సేవలు చిరస్మరనీయం . పేదల తలరాతలను మార్చి చరిత్రలో రామ రాజ్యాన్ని కళ్లముందు చూపించిన స్పూర్తి ప్రధాత రాజసం కలిగిన మహానేత ఆ నడక, కల్మషం ఎరుగని ఆ చిరునవ్వు సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలతో పేదలను ఆదుకున్న ఆపద్భాదంవుడు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి దాసారపు సదానందం, ఉపాధ్యక్షులు మోతె రాజమౌళి, మాధం కొంరయ్య, మండల కోశాధికారి శాస్త్రల కిరణ్, వీవర్స్ జిల్లా అధ్యక్షుడు ఆడెపు సంపత్, యూత్ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్, మండల నాయకులు వంగ నరేష్, రఘోత్తం రెడ్డి, రాజేందర్, చిట్యాల మార్కెట్ డైరెక్టర్ విజేందర్, మండలయూత్ అధ్యక్షుడు నూనెటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గణపతి నవరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు చేయాలి :కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** గణపతి నవరాత్రి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.సోమవారం ఐడిఒసి కార్యాలయపు కాన్ఫరెన్స్ హాల్లో గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహణపై పోలిస్, రెవెన్యూ, పంచాయితి రాజ్, విద్యుత్, మున్సిపాల్టీ, మత్స్యశాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి గణపతి నవరాత్రి ఉత్సవాలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని తెలిపారు. అవసరం మేరకు తాత్కాలిక సిబ్బందిని నియమించాలని పేర్కొన్నారు. మత్స్య శాఖ ద్వారా గజ ఈత గాళ్ళను ఏర్పాటు చేయాలని అన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా అంబులెన్స్, మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని తెలిపారు. విద్యుత్ శాఖ ద్వారా గణపతి మండపాలకు విద్యుత్ అనుమతులు జారీ చేయాలని, విద్యుత్ తీగలు కింద, విద్యుత్ స్తంభాలు ప్రక్కన మండ్పాలను ఏర్పాటు చేయకుండా నియంత్రణ చేయాలని అన్నారు. రెవెన్యూ, పంచాయితి కార్యదర్శుల ద్వారా గ్రామ స్థాయిలో ప్రజలకు గణపతి నవరాత్రి ఉత్సవాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని తెలిపారు. వ్యర్థాలు వేసేందుకు తప్పనిసరిగా డస్ట్ బిన్స్ ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో విజయలక్ష్మి, డీపీఓ నారాయణరావు, మత్స్య శాఖ అధికారి అవినాష్, అదనపు ఎస్పి బోనాల కిషన్, ఆర్డీవో మంగిలాల్, డిఎస్పీలు, సిఐలు, తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు చికిత్స, విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి : రిజ్వాన్ బాషషేక్

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి :** భారీ వర్షం కారణంగా వడ్లకొండ రోడ్డు డైవర్షన్ తెగిపోయినందున వెంటనే పనులు చేపట్టి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ అధికారులను ఆదేశించారు. అదే విధంగా రోగాలు ప్రజలుతున్నందున హాస్పటల్స్‌లో రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలని, పాఠశాలలు, హాస్పటల్స్‌లో విద్యార్థులు మంచి భోజనం ఇవ్వాలని ఆదేశించారు. సోమవారం వడ్లకొండ రోడ్డు డైవర్షన్ పనుల్ని కలెక్టర్ పరిశీలించారు. అదే విధంగా లింగాలఘనపురం మండలంలోని కుందారం వెల్లె కల్వర్లును పరిశీలించారు. పాలకుర్తిలోని కేజీబీవి వసతి గృహం, సాంఘీక సంక్షేమ గురుకు ల పాఠశాలను సందర్శించి పర్యవేక్షించారు. స్టేషన్‌ఘనపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంతా తనికీ చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని మండల, గ్రామాల్లో వారంరోజుల పాటు డ్రైడే పాటించాలన్నారు. వర్షాలు తగ్గుముఖం పట్టినందున గ్రామా ల్లో పారిశుద్య సమస్యపై దృష్టి పెట్టాలని, విష జ్వరా లు ప్రభలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కలెక్టర్ వెంట సంబందిల అధికారులు ఆర్‌డిఓ వెంకన్న, డిప్యూటి డిఎంహెచ్‌ఓ సుదీర్ పాల్గొన్నారు.

# కాళేశ్వరం వద్ద పరవళ్లు తొక్కుతున్న గోదావరిః జిల్లా కలెక్టర్ పరిశీలన



**ప్రజాపక్షం/కాళేశ్వరం :** వాయుగుండం ప్రభావంతో గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ఎగువలోని ఎల్లంపల్లి ప్రాజెక్టు గేట్లు ఎత్తి దిగువకు విడుదల చేసిన వరద నీటితో పాటు మానేరు, ప్రాణహితల నుండి భారీగా వరద నీరు వచ్చి చేరుతుండటంతో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం త్రివేణి సంగమ తీరం వద్ద సోమవారం గోదావరి ఉధృతరూపం దాల్చి పరవళ్ళు తొక్కుతోంది. గోదావరి వరద ఉధృతిని సోమవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా ఎగువ ప్రాంతాల్లోని రిజర్వాయర్ల గేట్లు ఎత్తి దిగువకు విడుదల చేయడంతో గోదావరి నదిలో వరద ఉధృతి భారీగా పెరుగుతుందని, ఈ క్రమంలో గోదావరి పరివాహక లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆయన వెంట డిఎల్పీఓ వీరభద్రయ్య, తహాశీల్దార్ ప్రహ్లాద్ రాథోడ్, ఎంపీడిఓ వేంకటేశ్వర్లు, ఇరిగేషన్ డీఈఈ సూర్య ప్రకాష్, సిఐ రామచందర్ రావు, ఎస్ఐ చక్రపాణి, కార్యదర్శి సత్యనారాయణ తదితర అధికారులు పాల్గొన్నారు.

# తెగిన రోడ్లకు మరమ్మతులు చేయిస్తాం

## బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సత్యనారాయణ



**ప్రజాపక్షం/పాలకుర్తి:** గత రెండు రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు తెగిన రోడ్లను ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి సహకారంతో మరమ్మత్తులు చేయించి రాకపోకలకు ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ ప్రజలకు భరోసా ఇచ్చారు. సోమవారం మండలంలోని కొండాపురం శివారు హనుమాన్ ఆలయ క్రాస్ నుండి చందా నాయక్ తండాకు వెళ్లే రోడ్డు తెగిపోవడంతో పాటు నలిగానికుంట వద్ద రోడ్డు తెగడంతో సోమవారం చందానాయక్ తండా వద్ద వారు తెగిన రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్‌తో కలిసి సత్యనారాయణ మాట్లాడుతూ తెగిన రోడ్ల వివరాలతోపాటు నీట మునిగిన పంటల వివరాలను, కూలిన ఇండ్ల వివరాలను ఎమ్మెల్యే యశస్వినిరెడ్డితోపాటు కాంగ్రెస్ పార్టి నియోజవకర్గ ఇంచార్జి ఝాన్సిరెడ్డిలకు అందజేశామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టి నాయకులు గుగ్గిళ్ల ఆదినారాయణ, నలమాస రమేష్ గౌడ్, మారం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యునివలె లైసెన్స్‌రెన్యువల్ చేసుకున్న జయశంకర్ భూపాలపల్లి జిల్లా జడ్జి పి.నారాయణ బాబు



**ప్రజాపక్షం/గణపురంః** గణపురం మండలంలోని చెల్పూర్ లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా రోడ్డు రవాణా శాఖ కార్యాలయంలో సామాన్యుడు వలె క్యూలైన్ లో తన లైసెన్స్ రెన్యువల్ చేసుకున్న జయశంకర్ భూపాలపల్లి జిల్లా జడ్జి పి.నారాయణ బాబును చూసిన పలువురు హర్షం వ్యక్తం చేస్తూ ఓ సాధారణ వ్యక్తి వలె తన లైసెన్స్ రెన్యువల్ చేసుకోవడం పట్ల పలువురు జిల్లా జడ్జిని అభినందించారు.

# భారీ వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి



**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** గత రెండు, మూడు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల పట్ల మండల ప్రజలు జాగ్రత్తగా, అప్రమత్తంగా ఉండాలని మాజీ జెడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు అత్యవసరమైతేనే బయటకు రావాలని, మీ ప్రాంతాలలోని తడిసిన కరెంటు స్తంబాలకు దూరంగా ఉండాలని కోరారు. పంట పొలాలలో తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

# పచ్చని చెట్లు-ప్రగతికి మెట్లు

## 24వ వార్డ్ కౌన్సిలర్ అనిల్ ఇంటింటికి మొక్కలు పంపిణీ

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** పచ్చని చెట్లు ప్రగతికి మెట్ల అని ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటాలని 24వ వార్డు కౌన్సిలర్ శిరూప అనిల్ అన్నారు. భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని 24వ వార్డులో శిల్ప అనిల్ ఇంటింటికి మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలని, ప్రతి ఇంటికి మొక్కలు అందజేయడం జరుగుతుందని వారి ఇండ్లలో మొక్కలు నాటి పరిరక్షించాలని కోరారు. కార్యక్రమంలో భూపాలపల్లి మున్సిపాలిటీ కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ ఇర్ఫాన్, కాంగ్రెస్ పార్టీ వార్డు అధ్యక్షులు కేవీ అశోక్ గౌడ్, యూత్ నాయకులు ఉప్పుగల కిషోర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగుల రాజిరెడ్డి, మొహమ్మద్ సాబీర్ ఖాన్, మిరియాల శ్రీనివాస్,మెగ్మా అధికారులు, మున్సిపల్ అధికారులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంచార్జి ఎంపిడిఓగా ప్రసాద్ రావు



**ప్రజాపక్షం/రేగొండ :** రేగొండ మండల ఇంచార్జి ఎంపీడీఓగా గడ్డం రాంప్రసాద్ రావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఆయన రేగొండ ఎంపీఓగా పని చేస్తున్నారు. ఇక్కడ ఎంపీడీఓగా విధులు నిర్వహించిన వెంకటేశ్వర్ రావు సెలవుపై వెళ్లడంతో ఎంపీఓకు బాధ్యతలు అప్పగించారు.

# ఆర్థిక సహాయం అందజేత



**ప్రజాపక్షం/తరిగొప్పుల:** మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు గాజుల రాజు అనారోగ్యంతో ఆదివారం మృతి చెందగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశా ల మేరకు బీఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షుడు పింగిలి జగన్మోహన్‌రెడ్డిబాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. మృతుడు గాజుల రాజు పార్థీవదేహానికి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు అంకం రాజారాం, నాయకుడు తాళ పెల్లి పోశయ్యగౌడ్, అంకం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత సమాజం కోసం సహకరించాలిఃకలెక్టర్ రోహిత్‌సింగ్




**ప్రజాపక్షం/రఘునాథపల్లి :** ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రజలు సహకరించాలని జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ అన్నారు. సోమవారం గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాల కారణంగా మండల కేంద్రంలోని ఆర్వీ ఎస్ కాంప్లెక్స్ సమీపంలో వరద నీరు వెళ్లకుండా రోడ్డుపై నిలిచి డ్రైనేజ్ సమస్య తలెత్తగా గ్రామ పంచాయితి కార్మికులు మరమ్మత్తులు చేపట్టారు.ఈ మేరకు జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ డ్రైనేజ్ వద్ద జరుగుతున్న పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఎక్కడ చూసినా ప్లాస్టిక్ బాటిళ్లు, కవర్లు కనిపిస్తున్నాయన్నారు. ప్లాస్టిక్ వాడకంపై అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అవసరమైతే ప్లాస్టిక్ రోడ్డుపై వేస్తే వారిని గుర్తించి జరిమానాలను విధించాలన్నారు. ఈ తనిఖీలలో ఎంపీడీవో శ్రీనివాసులు, ఇంచార్జి తహశిల్దార్ విమల, ఎంపీవో వెంకటేశ్వర్లు, గ్రామ పంచాయతి కార్యద్మి కవిత, రఘునాథపల్లి తాజామాజీ సర్పంచ్ పోకల శివకుమార్, పంచాయతి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు మినీ జాబ్‌మేళా

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** నిరుద్యోగ యువతీ, యువకులకు జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయంలో వరంగల్ జిల్లా వారి ఆధ్వర్యంలో ఈనెల 6వ తేదీనమినీ జాబ్‌మేళాను నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఉపాధి కల్పనా అధికారి ఉమారాణి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. యువతీ, యువకులు తమ రెస్యూమ్‌లతో పాటు విద్యార్హత సర్టిఫికెట్స్, జిరాక్స్ కాపీలతో మినీ జాబ్‌మేళాకు హజరు కావాలని కోరారు. మరిన్ని వివరాలకు 9801027897ను సంప్రదించాలన్నారు.